నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 15 మే 2024 పేజీలు 8

# గెలిచేది నేనే వచ్చేది కూటమి ప్రభుత్వమే



**యార్లగడ్డ**

గన్నవరం, మే 14, మేజర్ న్యూస్:గన్నవరం నియోజకవర్గం టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం నుంచి ఓటింగ్ వరకు తనతో పని చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు ధన్య వాదాలు చెప్పారు. నియోజకవర్గంలో గెలిచేది తానే నని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. అమరావతిలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ



**అన్న ప్రసాద వితరణ చేసిని తవ్వా శ్రీనివాస గుప్త**

హనుమాన్ జంక్షన్, మే 15, మేజర్ న్యూస్ : హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగినది. అన్నప్రసాద వితరణకు హనుమాన్ జంక్షన్ కు చెందిన వ్యాపార వేత్త శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ తవ్వా పూర్ణచంద్రరావు పద్మావతి దంపతుల కుమారుడు తవ్వా శ్రీనివాసగుప్త, సుబ్బలక్ష్మీ ప్రసన్న దంపతులు మంగళవారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ ఆలయ సిబ్బంది, అర్చకులు, సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు. మంగళ వారం తెల్లవారు జాము నుండే భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.





మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు -2024 పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తికాగా, ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సను భద్రపరచబోయే కృష్ణ విశ్వవిద్యాలయాన్ని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ తో కలిసి సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించారు. కృష్ణ విశ్వవిద్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బందోబస్తు కు ఎంత మంది సిబ్బందిని వినియోగిస్తున్నది, అక్కడ తీసుకున్న అదనపు సౌక ర్యాలు, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి, పోలీస్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ లు భద్రత గూర్చి పలు సూచనలు చేయడం జరిగింది. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని, మూడంచెల పటిష్ట భద్రత నడుమ ఈవీఎంలకు రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు.

## ఈవీఎంలుల్లో అభ్యర్థుల తలరాతలు!

# మచిలీపట్నం చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పోలింగ్

**కూటమి అభ్యర్థులు కొల్లు రవీంద్ర, వల్లభనేని బాలశౌరి**

మచిలీపట్నం,మేజర్‌న్యూస్:మచిలీపట్నం చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పోలింగ్ జరిగింది అని మచిలీ పట్నం కూటమి అభ్యర్థులు కొల్లు రవీంద్ర, వల్లభనేని బాలశౌరి అన్నారు. మంగళవారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నేతల మీడియా సమావేశం నిర్వహించారు. పేర్ని నాని మీద ఉన్న వ్యతిరేకతతో ప్రజలు కసిగా కూటమికి ఓట్లు వేశారు అన్నారు.



పోలింగ్ లో పాల్గొన్న ప్రతి ఒక్క ఓటరు మహాశయు లందరికీ వందనాలు అన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ 83% మేర ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఓ శుభపరిణామన్నారు. ఇంత పెద్ద ఎత్తున పోలింగ్ జరిగిందంటే అదంతా జగన్ మీద, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పేర్ని నాని మీద ఉన్న వ్యతిరేకత వల్లే అన్నారు. పోలింగ్ ప్రారంభ సమయానికి గంట ముందు నుంచే ప్రజలు ఓటు వేసేందుకు బూత్ లకు వచ్చారు. కొన్ని చోట్ల అర్ధరాత్రి 2గంటల వరకు పోలింగ్ జరిగినా ఓపికతో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కూటమికి ఓటు వేయాలన్న కసి ప్రజల్లో కనిపించిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు లేకపోయినా మహిళా ఓటర్లు పట్టుదలతో ఓటు వేశారు. దేశ విదేశాల్లో ఉన్న వాళ్లు లక్షలు ఖర్చు పెట్టుకుని ఓటు వేసేందుకు రావడమే కాకుండా పది మందిని ప్రభావితం చేశారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న సుమారు 5వేల మంది ఓటు వేసేందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రజలు స్వచ్ఛమైన తీర్పు ఇచ్చారు. ఆ తీర్పు కోసం జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వాటికి లొంగకుండా పని చేసి ప్రతి కార్యకర్తకి కొల్లు రవీంద్ర అభినందనలు తెలియ జేశారు. వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ మచిలీ పట్నంలో పేర్ని నాని కుటుంబాన్ని ఓడించాలన్న కసి ప్రజల్లో కనిపించిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం పెరిగింది అని, మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో 83% పైబడి ఓట్లు పోలయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమం లో కొనకళ్ల బుల్లయ్య, బండి రామకృష్ణ, గోపు సత్యనారాయణ, రొండి క్రిష్ణయాదవ్, మాదివాడ రాము, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ఈవీఎంలు

నందిగామ, మే 14, మేజర్ న్యూస్: మే 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా 83-నందిగామ ఎస్ సి అసెంబ్లీ నియోజకవర్గం నందు మొత్తం 2,05,480 ఓటర్లకు గాను 1,79,915 మంది ఓటర్లు వారి యొక్క ఓటు [illegible] వినియోగించుకోవడమైన[illegible] 87.56 శాతం ఓటింగ్ పోల్ అయినది అని 83 రిటర్నింగ్ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఏ రవీంద్ర రావు తెలిపయున్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎంస్ రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేసి ఈవీఎంస్ ను నోవా ఇంజనీరింగ్ కాలేజీ నందు నందిగామ అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ అబ్జర్వ్ నరిందర్ సింగ్ బాలి, ఐఏఎస్ వారి సమక్షంలో అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఈవీఎంస్ స్ట్రాంగ్ రూమ్లను సీల్ చేసి పోలీస్ బందోబస్త్ తో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 7అసెంబ్లీ సెగ్మెంట్లలో మొత్తం 84.45 శాతం పోలింగ్

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పోలింగ్ లో మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో మొత్తం 84.45 శాతం పోలింగ్ నమోదయిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని గన్నవరం సెగ్మెంట్ లో 84.88 శాతం, గుడివాడ 82.51%, పెడన 88.57 శాతం, మచిలీపట్నం సెగ్మెంట్లో 81.91 శాతం, అవనిగడ్డ 86%, పామర్రు 88.11 శాతం, పెనమలూరు 79.14 శాతం మొత్తంగా పార్లమెంట్ పరిధిలో 84.45 శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు. పోలైన ఓట్లకు సంబంధించి గన్నవరం అసెంబ్లీ మొత్తం 2,79,054 ఓట్లకు గాను 2,36,848 ఓట్లు పోలయ్యాయని, గుడివాడ సెగ్మెంట్లో 2,04,271 ఓట్లకు గాను 1,68,537 ఓట్లు పోలయ్యాయని, పెడన సెగ్మెంట్లో 1,67,564 ఓట్లకు గాను 1,48,413 ఓట్లు పోల్ కాగా, మచిలీపట్నం సెగ్మెంట్లో 1,96,680 ఓట్లకు గాను, 161,109 ఓట్లు పోల్ కాగా, అవనిగడ్డలో 2,12,331 ఓట్లకు గాను 1,82,600 ఓట్లు పోలయ్యాయని, పామర్రులో 1,84,632 ఓట్లకు గాను 1,62,683 ఓట్లు పోలయ్యాయని, పెనమలూరు సెగ్మెంట్లో 2,94,928 ఓట్లకు గాను 2,33,413 ఓట్లు పోలయ్యాయని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 15,39,460 ఓట్లకు గాను 12,93,603 ఓట్లు పోలై 84.45 శాతం పోలింగ్ నమోదయిందని కలెక్టర్ తెలిపారు.